TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
బుధవారం 25-02-2026

### రాజమండ్రి కల్తీ పాల ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను తీవ్రంగా ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురైదుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

హైదరాబాద్: బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

### 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి
# రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. రైతులు, మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలుకు నిధులు లేవని సాకులు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది. రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు. ప్రజల సొమ్మును ప్రజాప్రయోజనాలకు వాడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను, లగచర్ల గిరిజన భూములను, చివరకు హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూములను కూడా వదలడం లేదు. హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూములను లూటీ చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, దిల్లీకి సంచులు మోయడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

### మమతా బెనర్జీ నాయకత్వంతోనే
# ఇండియా కూటమికి మనుగడ

ఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమికి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీయే అసలైన నాయకురాలని, ఆమె లేకపోతే కూటమి ఉనికే ఉండదని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ బాధ్యతలను ప్రాంతీయ పార్టీలకు వదిలేయాలని ఆయన రాహుల్ గాంధీకి సూచించారు. గతంలో ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ మణిశంకర్ అయ్యర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన కేరళ సీఎం పినరయి విజయన్‌ను కూడా ప్రశంసించడంతో కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.

అయ్యర్ ఏమన్నారంటే..

కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అయ్యర్, విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమి నాయకత్వ బాధ్యతల్లో ప్రాంతీయ పార్టీల నేతలకు అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీకి ఆయన హితవు పలికారు. ఈ కూటమికి మమతా బెనర్జీ వెన్నెముక వంటి వారు. ఆమె లేని 'ఇండియా' కూటమిని ఊహించలేమని వ్యాఖ్యానించారు. స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ వంటి నేతలు కూటమిని నడిపించే సామర్థ్యం ఉన్నవారని మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.

భగ్గుమన్న బెంగాల్ కాంగ్రెస్..

అయ్యర్ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. అయ్యర్‌కు పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. "మమతా బెనర్జీ తెర వెనుక బీజేపీకి సహకరిస్తున్నారని అయ్యర్‌కు తెలియదా? రాజ్యసభ సీటు కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని మాకు అనుమానంగా ఉంది" అని చౌదరి విమర్శించారు. కాగా, ప్రస్తుతం తమ దృష్టి అంతా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంపైనే ఉందని, అయ్యర్ వంటి సీనియర్ నేతల వ్యాఖ్యలపై ఇప్పుడు స్పందించలేమని టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ పేర్కొన్నారు.

# ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత
### 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్

అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల ఉత్పత్తులపై విధించిన వివాదాస్పద టారిఫ్ ల (సుంకాలు)కు బ్రేక్ పడింది. ట్రంప్ నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో నేటి నుంచి ఆ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం అధికారికంగా ప్రకటించింది.

నేటి నుంచే నిలిపివేత..

'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ఇప్పటివరకు వసూలు చేస్తున్న టారిఫ్‌లను అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి నిలిపివేస్తారు. ఈ పరిణామంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన వేల కోట్ల టారిఫ్ సొమ్మును తిరిగి చెల్లిస్తారా (రిఫండ్) లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ట్రంప్ పంతం..

సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టిన ట్రంప్.. ఎలాగైనా 15 శాతం సుంకాలు అమలు చేస్తానని మళ్ళీ ప్రకటించారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్' ఇంకా వెలువడకపోవడంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచి అమలవుతాయా లేదా అన్నది సందిగ్ధంలో పడింది.

## సేవా తీర్థ్‌లో తొలి కేబినెట్ భేటీ... కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం

బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించడం, కేరళ పేరును 'కేరళం'గా మార్చడం సహా అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు, రాబోయే రోజుల్లో భారత్‌ను ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబెట్టడమే లక్ష్యంగా 'సేవా సంకల్ప్' పేరిట ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. నేడు 'సేవా తీర్థ్' ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం దేశ ప్రగతి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది అని కేబినెట్ అభివర్ణించింది. వలసవాద గతం నుంచి ఆత్మవిశ్వాసంతో కూడిన నవ భారతం వైపు సాగుతున్న ప్రయాణానికి ఈ నూతన పరిపాలనా కేంద్రం ఒక శక్తివంతమైన చిహ్నమని తీర్మానంలో పేర్కొన్నారు. 'సేవా తీర్థ్' అనే పేరు సేవ, బాధ్యత, అంకితభావాలకు ప్రతిరూపమని, ఇక్కడ పరిపాలనను ఒక పవిత్ర యాత్రగా భావిస్తామని వివరించారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ.. "స్వదేశీ ఆలోచన, ఆధునిక దృక్పథం, 140 కోట్ల ప్రజల అపార సామర్థ్యంతో భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం చేశాం" అని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల్లో భాగంగా, బాలికల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్‌పీవీ) 'గర్దాసిల్' టీకాను అందించే కార్యక్రమానికి పచ్చజెండా ఊపారు. అదేవిధంగా, కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించింది. మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిస్తూ సుమారు రూ.12,236 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు, జబల్‌పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే సంస్కరణలకు కూడా ఆమోదం లభించింది. ప్రభుత్వ పరిపాలన అధికార కేంద్రంగా కాకుండా, ప్రజల సాధికారతకు కేంద్రంగా పనిచేయాలని 'సేవా సంకల్ప్' తీర్మానంలో స్పష్టం చేశారు. 'నాగరిక దేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రాన్ని పాటిస్తూ, ప్రతి నిర్ణయం 140 కోట్ల ప్రజల సేవకే అంకితమవుతుందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడాన్ని గుర్తుచేస్తూ.. 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో భారత్‌ను త్వరలోనే ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు దృఢ సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం మీద, ఈ సమావేశం 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా ఒక బలమైన పునాది వేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీ మోడల్‌గా ఉండాలి

మొదటి పేజి తరువాయి

'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు.

'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్-6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ-కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

### శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను
# నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను రేపు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. "అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు" అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

: ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు.

### డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

దిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. డిజిటల్ అరెస్టులు, ఆర్థిక మోసాల బారినపడి అనేకమంది తమ జీవితకాల సంపాదనను పోగొట్టుకుంటున్నారు. 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు శాఖలకు వెళ్లి, లేదా బ్యాంకు యాప్‌లలో, ఇతరత్రా అధికారిక వేదికల ద్వారానే దీనిని పూర్తిచేయాలి. పింఛన్, రాయితీ, బీమా సొమ్ము, యూపీఐ.. అన్నీ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి. అందుకే బ్యాంకులు తరచూ కేవైసీ, రీ-కేవైసీ కోసం అడుగుతుంటాయి. మోసగాళ్లు ఈ విషయంలోనూ తప్పుడు కాల్స్, ఎస్ఎంఎస్‌లు, మోసపూరిత లింకుల ద్వారా రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు" అని మోదీ వివరించారు.

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం భక్తులు 25 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 15 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మొత్తం 76,506 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,049 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4.20 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు రోజు (శనివారం) 82,043 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.74 కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే. శనివారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినా, హుండీ ఆదాయం పెరగడం గమనార్హం.

## బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ.... హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ బయటపెట్టిన సంగతి తెలిసిందే

## భోలేబాబా, వైష్ణవి వంటి సంస్థలు లబ్ధి పొందాయి

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కల్తీ కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగింది కాదని, గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను ఉద్దేశపూర్వకంగా తుంగలో తొక్కడం వల్లే ఈ అపవిత్రత చోటుచేసుకుందని ఆయన విశ్లేషించారు. 2014 నుంచి పక్కాగా సాగుతున్న ఈ-టెండర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం 2020లో పూర్తిగా నీరుగార్చిందని మంత్రి ఆరోపించారు. నెయ్యి సేకరణలో అత్యంత కఠినంగా ఉండాల్సిన నిబంధనలను కేవలం ఐదు నెలల వ్యవధిలోనే సడలించడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆవు పాల ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారని ఆరోపించారు.గత ప్రభుత్వ నిర్ణయాలు భోలేబాబా, వైష్ణవి వంటి నిర్దిష్ట డెయిరీలకు భారీగా లబ్ధి చేకూర్చాయని ఆనం వివరించారు.

# పెద్దల సభ కు ఎవరు..?

ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. అసెంబ్లీలో బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశాలుండటంతో అధికార పార్టీ ఎవరిని రాజ్యసభకు పంపుతుందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఈ రెండింటిలో ఒకటి అధిష్టానం కోటాకు వెళ్లనుంది. తెలంగాణకు సంబంధించిన కీలక కేసుల్లో న్యాయవాదిగా ఉన్న ఆ పార్టీ నేత సింఘ్విని రాష్ట్రం నుంచి మరోమారు పెద్దల సభకు పంపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక, రెండో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని పలువురు నేతలు ఎవరికి వారు రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేసుకుంటుండగా, ఈసారి రెడ్డి, బీసీ, ఎస్టీ వర్గాల్లో ఒకరికి చాన్స్ ఉందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.



ఎవరిని పంపుతారో?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు దఫాలుగా ముగ్గురిని (రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి) రాజ్యసభకు పంపింది. ఈ జాబితాలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వి ఉన్నారు. సింఘ్వికి రెన్యువల్ కావడం దాదాపు ఖరారు కాగా, రెండో సభ్యుడిగా రాష్ట్రం నుంచి రెడ్డి, బీసీ లేదంటే ఎస్టీ వర్గాల నేతల పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి ఈ సీటు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఓటర్లున్న లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం లేకపోవడం, ఇప్పటివరకు నల్లగొండ జిల్లాకు చెందిన శంకర్‌నాయక్‌ను మాత్రమే ఎమ్మెల్సీగా నియమించడం, కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో పెద్దగా ప్రాధాన్యం కల్పించని నేపథ్యంలో ఈసారి బంజారా నాయకుడిని పెద్దల సభకు పంపే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

ఈ కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ చైర్మన్, ప్రస్తుత ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమకారుడిగా ఆయనకు అటు బంజారా సామాజిక వర్గంలోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ గుర్తింపు కూడా ఉంది. సీఎం రేవంత్ ఆశీస్సులు కూడా ఆయనకున్నాయని, రాహుల్ కోటరీలో తనకున్న సంబంధాలతో ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని బెల్లయ్య ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేరు కూడా వినిపిస్తోంది.

రేసులో పలువురు

సామాజిక సమీకరణల్లో భాగంగా బీసీలకు మరో అవకాశం ఇచ్చే అంశాన్నీ కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అధిష్టానంతో సన్నిహిత సంబంధాలున్న టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అంశాన్ని ఎజెండాగా చేసుకుని వెళుతున్న కాంగ్రెస్... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే పలు కీలక స్థానాల్లో ఆయా వర్గాల నేతలను నియమించిన నేపథ్యంలో ఈసారి రాజ్యసభకు అగ్రవర్ణాలకు చెందిన నాయకులను పంపుతారనే చర్చ కూడా జరుగుతోంది. ఇందులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి కూడా ఇప్పటికే ఢిల్లీ పెద్దలను కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి కూడా తన సేవలకు గుర్తింపుగా పెద్దల సభకు పంపుతారని ఆశిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ పరిణామాల్లో అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉప రాష్ట్రపతిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తున్నా ఆయన రాజకీయ అడుగు వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. అయితే, ఆయన్ను ఒప్పించేందుకు రేవంత్‌రెడ్డి యత్నిస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇక, మరో ట్విస్ట్ ఏమిటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ పేరు కూడా రాజ్యసభ రేసులో వినిపిస్తోంది. మంత్రిగా అజహరుద్దీన్ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ఆయన ఎమ్మెల్సీ లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ, ఆయనను ఎమ్మెల్సీగా నియమించే విషయం ఇప్పటివరకు ఎటూ తేలలేదు. ఈ నేపథ్యంలో అవసరమైతే మహేశ్‌గౌడ్‌ను రాజ్యసభకు పంపి, ఆయన స్థానంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అజహరుద్దీన్‌ను ఎంపిక చేసే అవకాశాలను కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పిన రేవంత్ రెడ్డి సర్కారు




చెల్లించనుండగా, అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుంది. ఈ నిధులతో ఏర్పాటు చేసే ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని 652 ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం అందిస్తారు. లబ్ధిదారులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయాలతో సుమారు 7.56 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం.


### స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. సుమారు 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 80 శాతానికి పైగా స్థానాలను కైవసం చేసుకుని మంచి జోరు మీద ఉంది. ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కూడా పూర్తి చేయాలని పార్టీ నాయకత్వం భావించింది. అయితే, ఎన్నికల హామీ అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు అంశానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తాజా నిర్ణయంతో స్పష్టమవుతోంది. కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును ఇప్పటికే కేంద్రానికి పంపామని, దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని మంత్రులతో అన్నట్లు తెలిసింది. కేంద్రం నిర్ణయం తర్వాతే పరిషత్ ఎన్నికల ప్రక్రియను మొదలుపెట్టాలని, అప్పటివరకు ఆగడం మేలని సీఎం సూచించగా, మంత్రులు కూడా ఏకగ్రీవంగా అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేంత వరకు తెలంగాణలో పరిషత్ ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం లేదు.

## నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డులో పెరుకపోయినా చెత్తను వెంటనే తరలించాలి.

ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం.






**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 24:**నిజాంపేట్ సర్కిల్ లో గత వారం రోజులుగా పెరుకపోయినా చెత్తను వెంటనే తరలించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత వారం రోజులుగా నిజాంపేట్ సర్కిల్ లో ఎక్కడికక్కడ చెత్త పెరుకపోయింది అని వెంటనే పెరుకపోయినా చెత్తను తరలించాలని, చెత్త పెరుకపోవడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని, మలేరియా వంటి వైరల్ ఫివర్లు వస్తున్నాయి అని వారు గుర్తు చేశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ను చెత్త లిఫ్టింగ్ చేయాలనీ కోరగా చెత్త లోఫ్టింగ్ టెండర్ గడువు ముగియడంతో అప్రూవల్ కు రాష్ట్ర ప్రభుత్వ వద్దకు వెళ్ళింది. అక్కడ నుండి రాగానే వెంటనే చెత్త లిఫ్టింగ్ మొదలు పెడతాము అని చెప్పారు అని అన్నారు.ఆలస్యం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం ఇబ్బంది పడుతుంది అని వెంటనే చెత్త తరలింపు మొదలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అస్సాం పిసిసి అధ్యక్షుడు గౌరవ్ గొగై తో కర్కనాగరాజు భేటీ



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24:**డిల్లీ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో అస్సాం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగై కుమారుడైన ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు , స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గౌరవ్ గొగై తో కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి వారి తో భేటీ అదయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అస్సాం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటారని కార్మిక వర్గాలు కూడా మద్దత్తూ ఇస్తున్నాయని అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి, కూకట్పల్లి నియోజకవర్గం ×చీఖజ అధ్యక్షులు కర్కనాగరాజు పాల్గొన్నారు.

## పాఠశాల నుండి విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల కోసం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు . గతవారం గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన సీఎం కప్పు కరాటే పోటీల్లో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గోల్డ్ మెడల్ ఒకరు బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 17 విభాగంలో మహమ్మద్ జుబేర్ 55 కిలోలు , 18 ప్లస్ విభాగంలో సిహెచ్. సంజయ్ 60 కేజీలు గోల్డ్ మోడల్స్ 18 ప్లస్ విభాగంలో బిహెచ్.నమ్రత 61 కేజీ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరు మంగళవారం బండి రమేష్ ని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వీరికి శాలువా కప్పి సన్మానించారు .అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మ రక్షణ తో పాటు పురుషులకు స్వీయ రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి కబాడీ కరాటే తో పాటు ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి సైతం అందజేసింది అన్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన స్థానికుడు అబ్దుల్ బాకీ వాక్యాన్ని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు మరింత మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి కరాటే లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కి పలు ఆహ్వానాలను మరియు

వివిధ సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24**:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించారు అనంతరం వారు శాలువాతో సన్మానించారు,అదేవిధంగా వివిధ సమస్యలను తెలపడానికి వచ్చిన వివిధ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మద్యం బాటిల్ ప్రత్యక్షం

కొబ్బరి బోండాలకు అనుమతులు లేవు కానీ కోటర్ సీసాలకు

నిబంధనలు కేవలం బోర్డులకేనా

ప్రమాదకరంగా మారిన బయో మెడికల్ వేస్ట్

ఆసుపత్రిలో పలుచోట్ల దర్శనమిస్తున్న ఇంజక్షన్లు మెడికల్ వేస్టేజ్

**నిజం న్యూస్ తెలంగాణ, ఫిబ్రవరి 24**షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రాణదానం చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, అధికారుల నిర్లక్ష్యం వల్ల రోగాలకు నిలయంగా మారుతోంది. షాద్‌నగర్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (జ౧జ) లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్న అధికారులు, ఆసుపత్రి లోపల జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను మాత్రం గాలికొదిలేశారు. నిబంధనలు కేవలం బోర్డులకేనా ఆసుపత్రి లోపలికి కొబ్బరిబోండాలను తీసుకురాకూడదని పెద్ద పెద్ద బోర్డులు పెట్టిన యాజమాన్యం, అదే ఆసుపత్రి రెండో అంతస్తులో దర్శనమిస్తున్న మద్యం సీసాలను ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోగులు కోలుకోవడానికి తాగే కొబ్బరినీళ్లపై ఉన్న నియమం, మందు బాటిళ్లపై లేదా? అని పౌరులు మండిపడుతున్నారు. ప్రమాదకరంగా మారిన బయో మెడికల్ వేస్ట్ ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ చూసినా వాడిన ఇంజక్షన్ సూదులు, సిరంజీలు, మెడికల్ క్రీములు కుప్పలుగా పడి ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటిని సురక్షితంగా ధ్వంసం చేయాలి, కానీ ఇక్కడ మాత్రం బహిరంగంగా పడేయడం వల్ల చిన్నారులకు, రోగులకు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం పొంచి ఉంది. స్వచ్ఛ భారత్ నినాదం ఈ ఆసుపత్రి గడప కూడా దాటలేదని ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది. బాధ్యులపై వేటు పడాల్సిందే! ఆసుపత్రిలో మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయి? సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారు? పారిశుధ్యం నిర్వహించాల్సిన వారు నిద్రిస్తున్నారా? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలివరణలో ఎక్కడ చూసినా వాడిన ఇంజక్షన్ సూదులు, సిరంజీలు, మెడికల్ క్రీములు కుప్పలుగా పడి ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటిని సురక్షితంగా ధ్వంసం చేయాలి, కానీ ఇక్కడ మాత్రం బహిరంగంగా పడేయడం వల్ల చిన్నారులకు, రోగులకు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం పొంచి ఉంది. స్వచ్ఛ భారత్ నినాదం ఈ ఆసుపత్రి గడప కూడా దాటలేదని ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది. బాధ్యులపై వేటు పడాల్సిందే! ఆసుపత్రిలో మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయి సెక్యూరిటీ సిబ్బంది ఏం పారిశుధ్యం నిర్వహించాల్సిన వారు నిద్రిస్తున్నారా అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.




## మా చిరకాల వాంఛ నెరవేర్చారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యోగ, పెన్షనర్ సంఘాల నేతల కృతజ్ఞతలు








**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 24:** దశాబ్దాల తమ వాంఛను నెరవేర్చారంటూ ఉద్యోగ, పెన్షనర్ సంఘాల నేతలు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకూ రూ.1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపు, రూ.1,056 కోట్ల మూలనిధితో ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన నేపథ్యంలో ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలను పొందే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అవకాశం లభించడం నిజంగా వరమని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ ఉద్యోగులు, పెన్షనర్ల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ తీసుకున్న ఈ నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిపోతాయని ఉద్యోగ సంఘాల నాయకులు కొనియాడారు. ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు ఉద్యోగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, పి.దామోదర్ రెడ్డి (పీఆర్‌టీయూ), చావా రవి (యూటీఎఫ్), కే.వెంకటేశ్వర్లు (టీఎన్జీవో), ఉపేందర్ రెడ్డి (టీజీవో), జి.సదానందగౌడ్ (ఎస్టీయూ), దామోదర్ రెడ్డి, ఉమాదేవి (పెన్షనర్స్), వి.రవీందర్ రెడ్డి (రెవెన్యూ), గిరి శ్రీనివాస్ రెడ్డి (సెక్రటేరియట్), ఖాదర్ (ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్), టి.లక్ష్మన్ (ఎక్సైజ్), తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ (డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్.రాములు, రమేష్ పాక, సీహెచ్.శ్రీనివాస్ (తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్), బాణాల రాంరెడ్డి, వి.భిక్షం (తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), డా.నిర్మల, ఎల్.దశరథ్(టీజీసీపీఎస్ఈయూ), గరికె ఉపేందర్‌రావు (జీపీవో), సుగంధిని (హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌డబ్ల్యూ), భూమేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.


## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి..

ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..









వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆ ం ో గ ్ య ప్ర యో జ నా ల గ ు ర ి ం చి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..



2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
బుధవారం 25-02-2026




# 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ

**ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ.. జాతిరత్నాలు.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి..**


'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ నటీనటులు: నవీన్ పోలిశెట్టి - మీనాక్షి చౌదరి - రావు రమేష్ - తారక్ పొన్నప్ప - చమ్మక్ చంద్ర - మహేష్ మాస్టర్ రేవంత్ తదితరులు సంగీతం: మిక్కీ జే మేయర్ ఛాయాగ్రహణం: యువరాజ్ నిర్మాతలు: నాగవంశీ - సాయి సౌజన్య రచన: నవీన్ పోలిశెట్టి - చిన్మయి ఘట్రాజు దర్శకత్వం: మారి ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ.. జాతిరత్నాలు.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి.. కొంత విరామం తర్వాత అనగనగా ఒక రాజుగా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతి కానుకగా ఈ రోజే విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: గోదావరి ప్రాంతానికి చెందిన రాజు (నవీన్ పోలిశెట్టి) పేరుకు జమీందారు కుటుంబ వారసుడే కానీ.. ఆస్తులన్నీ కరిగిపోవడంతో సామాన్యుడిలాగే జీవిస్తుంటాడు. తాను దర్జాగా బతకాలంటే బాగా డబ్బున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే మార్గమని భావించిన రాజు.. ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెడతాడు. అనేక సంబంధాలు చూశాక చివరికి పక్క ఊరికి చెందిన జమీందారు కుటుంబానికే చెందిన చారులత (మీనాక్షి చౌదరి)తో పెళ్లాడాలని నిర్ణయించుకుంటాడు. ఆమెను ప్రేమలోకి దించడానికి తన మిత్ర బృందంతో కలిసి అనేక ప్రణాళికలు వేస్తాడు. అవన్నీ ఫలించి చారులత.. రాజును ప్రేమిస్తుంది. చారులత తండ్రి కూడా వీరి పెళ్లికి అంగీకరిస్తాడు. ఇద్దరికీ ఘనంగా వివాహం జరిపిస్తాడు. కానీ పెళ్లి తర్వాతే చారులత కుటుంబం గురించి ఒక షాకింగ్ విషయం తెలుస్తుంది రాజుకు. ఆ విషయం ఏంటి.. అది తెలిశాక అతనెలా స్పందించాడు.. చారులతతో రాజు ప్రయాణం ఎలా సాగింది.. అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: నవీన్ పొలిశెట్టి.. చిన్న హింట్ ఇస్తే అల్లుకుపోయే రకం. అతడికి కావాల్సిందల్లా తన టైమింగ్ కు సరిపోయే క్యారెక్టర్.. కొంచెం విషయం ఉన్న కథ. అవి కుదిరాయంటే తన పెర్ఫామన్సుతో సినిమాను తీసుకెళ్లి మరో స్థాయిలో నిలబెట్టగల ప్రత్యేకమైన ప్రతిభ అతడిది. సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసిన అనుభవం ఉండడంతో తన బలానికి తగ్గట్లు తన పాత్రను.. సన్నివేశాలను మలుచుకోవడంలో భాగంగా రైటింగ్ లోనూ ఒక చేయి వేస్తుంటాడు నవీన్. ఈసారి అతను చిన్మయి ఘట్రాజు అనే రచయితతో కలిసి సొంతంగా కథ-స్క్రీన్ ప్లే-మాటలు రాసుకుని మరీ రంగంలోకి దిగాడు. తన శైలికి నప్పే పాత్రను తనే తీర్చిదిద్దుకోవడంతో 'అనగనగా ఒక రాజు'లో అతడికి ఎదురే లేకపోయింది. గోదావరి ప్రాంతంలో ఆడంబరంగా బతికే జమీందారు వారసుడి పాత్రను అణువణువునా ఎక్కించుకుని ఆ పాత్రలో నవీన్ జీవించేయడంతో ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం అందుతుంది. యువత మాత్రమే కాక ఫ్యామిలీ ఆడియన్స్ సైతం ఎంజాయ్ చేసేలా వినోదాల వల్లరిగా 'అనగనగా ఒక రాజు' తెరకెక్కింది. కొంచెం ఎమోషనల్ టచ్ కూడా ఉన్న ఈ చిత్రం సంక్రాంతికి పర్ఫెక్ట్ ఎంటర్టైనర్. 'మింగ మెతుకు లేకపోయినా మీసాలకు సంపెంగ నూనె..' సామెతను గుర్తు చేసే పాత్ర 'అనగనగా ఒక రాజు'లో హీరోది. ఇలాంటి టిపికల్ క్యారెక్టర్ నవీన్ చేతికి చిక్కితే అతను చెడుగుడు ఆడకుండా ఎలా ఉంటాడు? కాకపోతే నవీన్ ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో తన స్టైల్ చూసి.. గోదావరి భాష-యాసను అతనెంత ఆకళింపు చేసుకుంటాడో అన్న సందేహాలు కలుగుతాయి. కానీ ఆ సందేహాలను పటాపంచలు చేస్తూ ఈజీగా క్యారెక్టర్లో ఒదిగిపోయాడు నవీన్. తొలి సన్నివేశం నుంచే అతడి ఫ్లో మొదలైపోతుంది. జమీందారు వారసుడినంటూ బిల్డప్పులిస్తూ హడావుడి చేస్తూ సాగే తన క్యారెక్టర్ తో త్వరగా కనెక్ట్ అయిపోతాం. ఆ తర్వాత అతడి పెళ్లి ప్రయత్నాలతో కథ మరింత ఊపందుకుంటుంది. హీరోయిన్ని పడేయడానికి అతడు వేసే ప్రణాళికల చుట్టూ నడిచే సీన్లు భలేగా పేలాయి. ఓవైపు ట్రెండీగా అనిపించే సీన్లు.. ఇంకోవైపు నవీన్ పెర్ఫామెన్స్.. మరోవైపు అదిరిపోయే డైలాగులతో ప్రతి సీన్లోనూ ఎంటర్టైన్మెంట్ అదిరిపోతుంది. హీరోకు అంతా అనుకూలంగా సాగిపోతుంటే.. ఇంటర్వెల్ దగ్గర కథలో ఏదో ఒక మలుపు ఉంటుందని.. హీరోకు షాక్ తగులుతుందని అర్థమైపోతుంది. అందుకు తగ్గట్లే ట్విస్ట్ ఉంటుంది. అది బాగా పేలింది. ఇంటర్వెల్ తర్వాత కూడా 'అనగనగా ఒక రాజు' ఫన్ మూడ్ కొనసాగుతుంది. సన్నివేశాలు మంచి టెంపోతో సాగుతాయి. హీరోయిన్ని పెళ్లి చేసుకోవాలని సెటిలైపోవాలని హీరో అనుకుంటే.. మరింత ఇబ్బందుల్లో పడడంతో కథ రసకందాయంలో పడుతుంది. ఇక తన కష్టాలన్నీ తీర్చుకోవడానికి ప్రెసిడెంటుగా పోటీ చేయాలని హీరో నిర్ణయించుకున్నాక రూరల్ పాలిటిక్స్ చుట్టూ కథ నడుస్తుంది. ఈ దశలో కథనం కొంచెం నెమ్మదిస్తుంది. సన్నివేశాలు కూడా రొటీన్ అనిపిస్తాయి. చాలా సినిమాల్లో చూసిన సీన్లే ఇందులోనూ కనిపిస్తాయి. ఫ్లో కొంచెం దెబ్బ తింటున్న దశలో మళ్లీ నవీన్ అందుకుని కావాల్సిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేస్తాడు. ప్రి క్లైమాక్స్ నుంచి కథ సీరియస్ టర్న్ తీసుకుంటుంది. నవీన్ లో ఇప్పటిదాకా చూడని ఎమోషనల్ యాంగిల్ ఇక్కడ చూస్తాం. అందులోనూ అతను ఆకట్టుకున్నాడు. కొంచెం మెలో డ్రామా ఎక్కువైనట్లు అనిపించినప్పటికీ.. క్లైమాక్స్ ఆకట్టుకుంటుంది. మళ్లీ చివరికి నవ్వులతోనే ప్రేక్షకులను థియేటర్ నుంచి బయటికి పంపిస్తాడు పొలిశెట్టి. సంక్రాంతి సీజన్లో పర్ఫెక్టుగా ఫిట్ అయ్యే కథ కావడం.. నవీన్ పొలిశెట్టి నాన్ స్టాప్ గా ఎంటర్టైన్ చేయడం 'అనగనగా ఒక రాజు'కు అతి పెద్ద బలాలు. కంటెంట్ పరంగా ఈ చిత్రం 'సంక్రాంతి విన్నర్' అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. నటీనటులు: ఎలాంటి సినిమా చేసినా.. అందులో ఎంతమంది ఆర్టిస్టులున్నా ప్రేక్షకుల దృష్టంతా తన మీదే నిలిచేలా చేసుకునే స్పెషల్ టాలెంటు నవీన్ పొలిశెట్టిది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'లో అనుష్కను సైతం డామినేట్ చేసిన ఘనత తన సొంతం. 'అనగనగా ఒక రాజు'లో అయితే పూర్తిగా అతడి వన్ మ్యాన్ షోను చూడొచ్చు. గోదావరి ప్రాంత మనుషుల ఆహార్యాన్ని.. తీరును.. భాషను యాసను పూర్తిగా ఆకళింపు చేసుకుని రాజు పాత్రలో అతను పెర్ఫామ్ చేసిన తీరుకు ఫిదా అయిపోతాం. నాన్ స్టాప్ ఫన్ తో 'స్టార్ ఎంటర్టైనర్' అని తనకున్న ట్యాగ్ కు పూర్తి న్యాయం చేశాడు నవీన్. కామెడీ ఎంత బాగా చేశాడో.. ఎమోషన్లను కూడా అంతే పండించాడు. హీరోయిన్ మీనాక్షి చౌదరి తన పాత్రలో చక్కగా ఒదిగిపోయింది. అందంగా కనిపిస్తూనే అభినయంతోనూ ఆకట్టుకుంది. రావు రమేష్ చిన్న పాత్రలో ఓకే అనిపించాడు. ఆయనకు స్క్రీన్ టైమ్ తగ్గింది. నెగెటివ్ రోల్ లో తారక్ పొన్నప్ప బాగానే చేశాడు. సహాయ పాత్రల్లో చమ్మక్ చంద్ర.. మహేష్ బాగా చేశారు. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ 'బుల్లిరాజు' రేవంత్ బాగా ఎంటర్టైన్ చేశాడు. సాంకేతిక వర్గం: 'అనగనగా ఒక రాజు'కు సాంకేతిక హంగులు బాగా కుదిరాయి. మిక్కీ జే మేయర్ తన శైలికి భిన్నంగా మంచి ఊపున్న పాటలు ఇచ్చాడు. 'భీమవరం బాల్మా' పాట బాగా పేలింది. మిక్కీ నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. యువరాజ్ ఛాయాగ్రహణం బావుంది. విజువల్స్ సినిమా శైలికి తగ్గట్లు సాగాయి. సితార సంస్థ సంస్థ స్థాయికి తగ్గట్లే ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నాయి. నవీన్ పోలిశెట్టి.. చిన్మయి ఘట్రాజు కలిసి రాసిన స్క్రిప్ట్ సినిమాకు మేజర్ హైలైట్. వీళ్లిద్దరూ స్క్రీన్ ప్లేతో మ్యాజిక్ చేశారు. ఆర్గానిగ్గా వినోదం పండేలా చక్కటి సన్నివేశాలు రాసి వాటిని తెర మీద ఎగ్జిక్యూట్ చేశారు. మారి డైరెక్షన్ కూడా మెప్పించింది.

చివరగా: అనగనగా ఒక రాజు..

నవీన్ పోలిశెట్టి షో రేటింగ్- 2.75/5




# దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ!




ఈ మధ్యకాలంలో సినిమా, రాజకీయ, క్రికెట్ రంగాలకు చెందిన ప్రముఖుల బయోపిక్స్ ను తెరపైకి తీసుకొస్తూ మనకు తెలియని ఎన్నో విషయాలను ఈ సినిమాల ద్వారా తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా చారిత్రక అంశాలను కూడా తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే ఇప్పుడు ఏకంగా భారతీయ సినిమా పితామహుడైన దుండిరాజ్ గోవింద్ ఫాల్కే బయోపిక్ ను తెరపైకి తీసుకురాబోతున్నారు. భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయితగా పేరు దక్కించుకున్న ఈయన దాదాసాహెబ్ ఫాల్కేగా ప్రసిద్ధి చెందారు. ముఖ్యంగా 1913లో తన మొదటి సినిమా తీసిన ఈయన.. తన జీవిత కాలంలో 95 ఫీచర్ ఫిలిమ్స్ నిర్మించి పేరు దక్కించుకున్నారు. ూశ్రీంశీ =ఘుఽ - 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ ఇక ఈయన పేరు మీద గానే సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అతి తక్కువ మందికి మాత్రమే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందిస్తూ వారికంటూ ఒక స్థానాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ నేపథ్యంలోనే బాలీవుడ్ లో ఈ దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా బయోపిక్ ను తెరకెక్కించడానికి సిద్ధం అయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ. నిజానికి ఈ సినిమా స్క్రిప్ట్ ఎప్పుడో మొదలయ్యింది. కానీ కొన్ని కారణాలవల్ల స్క్రిప్ట్ ప్రక్రియ ఆగిపోవడంతో అభిమానులు కూడా కాస్త నిరాశ వ్యక్తం చేశారు. ూశ్రీంశీ =ఘుఽ - నిర్మాతకు కారు.. ఓ ట్విస్ట్ ఇచ్చిన రావిపూడి అయితే ఇప్పుడు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. రాజ్ కుమార్ హిరానీ , అమీర్ ఖాన్ ల సహకారం తిరిగి పట్టాలపైకి వచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు సోషల్ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా దాదాసాహెబ్ ఫాల్కే జీవితం గురించి చెబుతూనే సమకాలీనంగా ప్రేక్షకులకు అనిపించాలని అమీర్ ఖాన్ భావిస్తున్నారట. అందులో భాగంగానే ఇప్పటి నేటివిటీకి తగ్గట్టుగా సినిమాను రూపొందించాలని అమీర్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ భావిస్తున్నారు. ఇక అన్నీ అనుకున్నట్లు జరిగితే మార్చి నుండి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజమౌళితో పోల్చడంపై అనిల్ ఏమన్నారంటే.. ముఖ్యంగా సున్నితమైన స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్ర బృందం చాలా జాగ్రత్తగా ముందుకు వెళుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రాజ్ కుమార్ హిరానీ చివరిగా షారుక్ ఖాన్ తో ఢంకీ సినిమా చేశారు. అయితే ఈ సినిమాకి సోషల్ మీడియాలో వచ్చిన అభిప్రాయాలను ఆయన దృష్టిలో పెట్టుకొని.. ఇకపై సోషల్ మీడియాలో చర్చలకు ఛాన్స్ ఇవ్వకుండా ఈ సినిమాను తెరకెక్కించాలని భావిస్తున్నారట. మరొకవైపు అమీర్ ఖాన్ కూడా ఈ సినిమాపై ఎటువంటి విమర్శలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. బుక్ మై షో.. సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద ఎవరి జోరు ఎంత? ఇదిలా ఉండగా అమీర్ ఖాన్, హిరానీ గతంలో పీకే , 3 ఇడియట్స్ వంటి బ్లాక్ బాస్టర్ విజయాలను అందించారు. ఈ నేపథ్యంలోనే మళ్లీ ఇద్దరి కాంబినేషన్లో ఈ బయోపిక్ రాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా రాజకుమారి హిరానీ సున్నితమైన విషయాలను తెరపై చూపించేటప్పుడు తరచూ వివాదాలు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు ఒక బయోపిక్ కాబట్టి.. ఏదైనా తప్పు జరిగితే విమర్శలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందనే వార్తలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ప్రస్తుతం వీరిద్దరూ 3 ఇడియట్స్ సీక్వెల్ పై పనిచేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తవ్వగానే తిరిగి దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను ప్రారంభించనున్నట్లు సమాచారం.

# మన శంకరవరప్రసాద్ గారు.. 2వ రోజు టోటల్ ఎంత వచ్చాయంటే..




సంక్రాంతి పండుగ బాక్సాఫీస్ వద్ద ఇప్పుడే అసలు సిసలైన జోరు మొదలైంది. మెగాస్టార్ చిరంజీవి తన వింటేజ్ మేనరిజమ్స్‌తో థియేటర్లలో చేస్తున్న రచ్చకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. అనిల్ రావిపూడి తన మార్క్ కామెడీతో చిరంజీవిని పర్ఫెక్ట్‌గా ప్రజెంట్ చేయడంతో, 'మన శంకర వరప్రసాద్ గారు' (మీా+) సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా కేవలం అభిమానులకే కాకుండా, సామాన్య ప్రేక్షకులకు కూడా ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తోంది. ూశ్రీంశీ =ఘుఽ - దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ! మొదటి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లను రాబడుతున్న ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించింది. పండుగ సెలవులు ప్రారంభం కావడంతో అన్ని సెంటర్లలోనూ థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కనిపిస్తున్నాయి. కేవలం సింగిల్ స్క్రీన్స్‌లోనే కాకుండా, మల్టీప్లెక్స్‌లలో కూడా ఈ మెగా ఎంటర్‌టైనర్‌కు టికెట్లు దొరకడం గగనమైపోతోంది. బుక్ మై షో వంటి ప్లాట్‌ఫారమ్స్‌లో టికెట్ల కోసం ఆడియన్స్ పోటీ పడుతున్నారు. ఇక అసలు వసూళ్ల విషయానికి వస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' రెండు రోజుల్లోనే భారీ మార్కును అందుకుంది. ఈ సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 120 కోట్ల రూపాయల గ్రాస్‌ను వసూలు చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసిందని మేకర్స్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ఒక కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అనిల్ రావిపూడి వరుసగా ఆరోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరడం మరో రికార్డ్. 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ ఈ సందర్భంగా అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. తన కెరీర్‌లో ఈ సంక్రాంతి ఎంతో ప్రత్యేకమైనదని, కేవలం రెండు రోజుల్లోనే 120 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రేక్షకులను నవ్వించడమే తన లక్ష్యమని, చిరంజీవి గారిని అలా సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సినిమా సక్సెస్ మీట్‌లో కూడా అనిల్ తనపై వచ్చే ట్రోల్స్ గురించి చాలా స్పోర్టివ్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో తన గురించి వచ్చే మీమ్స్ చూసి తాను కూడా ఎంజాయ్ చేస్తానని, కానీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణే తన కష్టానికి దక్కిన ప్రతిఫలమని ఆయన చెప్పారు. ఇక ముందు ముందు పండుగ సెలవులు ఇంకా ఉండటంతో, ఈ సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైన ఈ చిత్రం, లాంగ్ రన్‌లో మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. మెగాస్టార్ మ్యాజిక్ అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ తోడవ్వడంతో, 'మన శంకర వరప్రసాద్ గారు' ఈ సంక్రాంతికి అసలైన విన్నర్‌గా నిలిచారని ఫ్యాన్స్ చెబుతున్నారు.

# తొలి సినిమాతోనే విమర్శలు.. టాక్సిక్ టీజర్ బ్యూటీ షాకింగ్ నిర్ణయం!



ఇదిలా ఉండగా ఈ సినిమా నుండి హీరో యష్ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన పాత్రను రివీల్ చేస్తూ విడుదల చేసిన టీజర్ ద్వారా భారీ పాపులారిటీ అందుకుంది బీట్రిజ్ టౌఫెన్ బాచ్.

టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. ప్రముఖ లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా వస్తున్న చిత్రం ఇది.. నయనతార , హుమా ఖురేషి, కియారా అద్వానీ, తారా సుతారియా తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని వెంకట్ కే నారాయణ , యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇకపోతే ఈ సినిమాలో ప్రముఖ హాలీవుడ్ బ్యూటీ కీలక బీట్రిజ్ టౌఫెన్ బాచ్ పాత్ర పోషించారు. దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ కి సర్వం సిద్ధం.. కానీ! ఇదిలా ఉండగా ఈ సినిమా నుండి హీరో యష్ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన పాత్రను రివీల్ చేస్తూ విడుదల చేసిన టీజర్ ద్వారా భారీ పాపులారిటీ అందుకుంది బీట్రిజ్ టౌఫెన్ బాచ్. ఇందులో కారులో హీరో యష్ తో చేసిన బోల్డ్ సన్నివేశం సోషల్ మీడియాలో విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈమెపై అణుచిత వ్యాఖ్యలు చేస్తూ చాలా మంది ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు సెన్సార్ చేయని ఈ టీజర్ కట్ పై కొనసాగుతున్న చర్చల మధ్య రాత్రికి రాత్రి సంచలనంగా మారిపోయిన ఈమెను ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కూడా చాలామంది విమర్శించారు. 'అనగనగా ఒక రాజు' మూవీ రివ్యూ అలా సోషల్ మీడియా వేదికగా తనపై పెరిగిపోతున్న వ్యతిరేకతకు విసిగిపోయిన ఈమె ఊహించని నిర్ణయం తీసుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. విషయంలోకి వెళ్తే తనపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను డీ యాక్టివేట్ చేసింది. ముఖ్యంగా నెటిజన్స్ నుండి అనవసరమైన శ్రద్ధ, విమర్శలు ఎదుర్కోవడంతో వాటిని నివారించడానికి ఇలా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా ఇది చూసిన కొంతమంది యష్ అభిమానులు.. పాపం తొలి ఇండియన్ మూవీతోనే ఈమె విమర్శలు ఎదుర్కొంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. నిర్మాతకు కారు.. ఓ ట్విస్ట్ ఇచ్చిన రావిపూడి ఇకపోతే ఈ సినిమా టీజర్ లో చూపించిన అశ్లీలతపై ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేసింది. ఈ టీజర్ లోని దృశ్యాలు మహిళల గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని , కన్నడ సంస్కృతిని కించపరిచేలా ఉన్న ఈ టీజర్ ను వెంటనే తొలగించాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ డిమాండ్ చేశారు. అటు దీనిపై స్పందించిన మహిళా కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. ఇక మరొకవైపు సామాజిక కార్యకర్త దినేష్ కళ్ళపల్లి కూడా అభ్యంతరకర దృశ్యాలపై సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన సెన్సార్ బోర్డు ఈ టీజర్ ను నేరుగా యూట్యూబ్లో విడుదల చేశారు. దీని అధికార పరిధికి వెలుపల ఉన్న దేనికైనా సరే సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసే నిబంధన లేదు అని బోర్డ్ స్పష్టం చేసింది.